# ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!

# కరెంట్‌కు మొండిచెయ్యి

- కౌలుదారు కాలం పెడితే హక్కులు కోల్పోతామంటూ భయపడుతున్న రైతన్నలు
- మూడు గంటల కరెంట్ చాలంటూ టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు
- మండిపడుతున్న కర్షకలోకం
- 10 హెచ్‌పీ మోటర్లతో నిత్యం గండమే..

## మంట కాపేసుకొని కాపు కాసేటోళ్లం..

కాంగ్రెస్సోల పాలనల రాత్రిపూట చేనుకానే మంట కాపేసుకొని కరెంట్ కోసం కాపుకాసేటోల్లం. రాత్రి రెండు గంటలు ఇస్తే.. పగలు మూడు గంటలు వచ్చేది. గంటసేపు ఉందంటే పోయ్యేది. ఎప్పుడస్తదో కూడా తెల్వకుండె. అర్ధరాత్రి అపరాత్రి అని లేకుండా పోలంకానే పడికాపులు కాస్కొని ఉండేటోల్లం. ఉండే ఈ కరెంట్ తిప్పలకి మోటర్లు కూడా వారం పదిరోజులకు కాలిపోయేటివి. ఒక మడికూడ తడవక పంట ఎందుకు చేసినంరా అనిపిచ్చేది. అస్సొంటిది ఇప్పుడసలు ఆ సమస్యనే లేదు. 24 గంటలు కరెంట్ పోకుండా ఉంటుంది. ఇష్టమొచ్చినప్పుడల్లా మోటర్లేసుకుంటూ సాగు చేసుకుంటున్నాం. మళ్ల గీ మూడు గంటల కరెంట్ ఏందో అర్థమైతలేదు. మతి ఉండి చెబుతరా మతి లేక చెబుతరా ఈ కాంగ్రెస్సోళ్లు. యా లెక్కన మూడు గంటల కరెంట్ సరిపోతది. ఎవుసం చేసేటోనికి కరెంట్ సంగతి తెలుస్తది. ఎవుసం చేయనోళ్లంతా మాట్లాడనింకె వస్తుండ్రు. 10హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలంటే యాడికెంచి అయితది. ఒకవేల అప్పుసొప్పు చేసి పెట్టుకున్నా మూడు గంటల కరెంట్‌తోటి ఎన్ని మళ్లు తడుస్తయి. ఈడ రాత్రింబవళ్లు కాపుకాసుకొని కాప్దానం చేసేటోనికి తెలుస్తది. కేసీఆర్ సారు మనకేం అన్యాయం చేసిండు. పింఛన్లు ఇస్తుండు. 24 గంటల కరెంట్ పుల్లుగా ఇస్తున్నాడు. మనలెక్క భూములున్నోళ్లకి పెట్టుబడి పైసలు కూడా ఇస్తున్నాడు. ఇంత మంచిగ చేస్తుంటే ఇంకేం కావాలి.



కాంగ్రెసోళ్ల మాటలు నమ్మితే మన గుంత మనమే తవ్వుకున్నట్లయితది. తెలంగాణ వచ్చినంక భూముల రేట్లుకూడా బాగా పెరిగినయ్. కేసీఆర్ కారణంగా ఇయ్యాల రైతులంతా సంతోషంగా బతుకుతున్నారు. 24 గంటల కరెంటుతోటి 3 హెచ్‌పీ, 5 హెచ్‌పీ మోటర్ల కింద రెండు పంటలు సాగుచేసుకుంటున్నం.

**- తెలుగు బాల బుచ్చయ్య, మూలమల్ల, ఆత్మకూరు**

## సీఎం కేసీఆర్ వెంటే ఉంటాం



10 హెచ్‌పీ మోటర్లను రైతులు ఎక్కడ వినియోగించడం లేదు. 10 హెచ్‌పీ మోటర్లను వినియోగిస్తే ఎక్కువ విద్యుత్‌తో పాటు కొద్ది సమయంలో బోరు బావుల్లోని నీరంతా త్వరగా అయిపోతుంది. దీని ద్వారా మోటర్లు కాలిపోవడంతో పాటు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయే అవకాశం ఉంది. 3 లేదా 5 హెచ్‌పీ మోటర్లు రైతులకు సరిపోతాయి. కాంగ్రెస్ నాయకులు ఏనాడైన వ్యవసాయం చేసి ఉండే తెలుస్తుండే. ఏ మోటర్లు వాడాలో ఏ మోటర్లు వాడకూడదో. సీఎం కేసీఆర్‌కు వ్యవసాయం తెలుసు కాబట్టే రైతుల పక్షాన నిలబడుతున్నాడు. 10 హెచ్‌పీ మోటర్ల వినియోగంతో నష్టాలు తప్ప లాభాలు లేవు. అందుకే 24 గంటల కరెంట్ ఇచ్చే సీఎం కేసీఆర్ వెంటే ఉంటాం.

**-నరసింహ, రైతు, బెక్కెం, చిన్నంబావి మండలం**

## కేసీఆర్‌తోనే వ్యవసాయం పండుగ



వ్యవసాయ రంగాన్ని ఆగమగం చేసిన కాంగ్రెస్ నాయకులు మళ్లీ ఏ మొఖం పెట్టుకొని ఓట్లు అడగటానికి వస్తున్నారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత కేసీఆర్ సీఎం కావడంతో దండుగ అన్న వ్యవసాయాన్ని పండుగ చేసిన దమ్మున నాయకుడు కేసీఆర్. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇచ్చిన కరెంట్‌తో అవస్థలు పడేవాళ్లం. రాత్రి సమయాల్లో పొలానికి నీరు పెట్టాడనికి వెళ్లి కరెంట్ షాక్, పాము కాటులతో చనిపోయేవారు. కేసీఆర్ రాకతో 24 గంటలఉచిత కరెంట్‌తో రైతులు రాత్రుళ్లు పొలాలకు వెళ్లకుండానే వ్యవసాయం చేసుకుంటున్నాం. కాంగ్రెస్ నాయకుడు మూడు గంటల కరెంట్ సరిపోతుందంటూ ప్రచారం చేస్తున్నారు. రైతులకు మళ్లీ కష్టాలు తప్పవు. కాంగ్రెసోళ్లకు సాగుపై అవగాహన లేకపోవడం సిగ్గుచేటు. 10 హెచ్‌పీ మోటర్లు వల్ల రైతుకు లక్షఖర్చు ఎవరు భరిస్తారు. కాంగ్రెసోళ్ళు చెపినట్లు చేస్తే మా కష్టాలను మేమే కొనితెచ్చుకునట్లే. వాళ్లను నమ్మి మళ్లీ మోసపోం. నిరంతర కరెంట్ కావలంటే మళ్లీ కేసీఆర్ రావాలి, కారు గుర్తుకు ఓటు వేయాలి. మా బతుకులను బాగు చేసిన కేసీఆర్‌కే మాఓటు.

**-మణ్యంగౌడ్, రైతు.షాపూర్, ఖిల్లాఘణపురం**

## మూడు గంటల కరెంట్‌తో అరిగోస తప్పదు



తెలంగాణ ప్రభుత్వం 24 గంటల కరెంట్ ఇచ్చినప్పటికీ మూడు ఎకరాల భూమిలో పంటను పండించాలంటే అనునిత్యం వ్యవసాయ పొలంలో పనిచేస్తున్నాం. కాంగ్రెస్ నాయకులు మాత్రం మూడు గంటల కరెంట్ సరిపోతుందని చెప్పడం సిగ్గుచేటు. మూడు గంటల సమయంలో మూడు మడులు కూడా పారవు. వారికి వ్యవసాయం మీద ఏ మాత్రం అవగాహన లేదు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు అరిగోస తప్పదు. గతంలో కరెంట్ కోసం రాత్రి పగళ్లు కుటుంబాలను విడిచి పొలంలోనే గడపాల్సి వచ్చేది. కానీ తెలంగాణ ప్రభుత్వం 24 గంటల కరెంట్ ఇవ్వడంతో ఎప్పుడైన వెళ్లి పొలానికి నీరు పారబెట్టుకొని సేద్యం చేసుకుంటూ కుటుంబ సభ్యులతో సంతోషంగా గడుపుతున్నాం. సీఎం కేసీఆర్‌తోనే రైతుల కష్టాలు తీరుతాయి. అందుకు సీఎం కేసీఆర్ మళ్లీ గెలవాలి. నా ఓటు బీఆర్ఎస్ పార్టీకే.

**- జక్కుల గణేశ్, రైతు, అయ్యవారిపల్లి, చిన్నంబావి మండలం**

## 10హెచ్‌పీ మోటర్లు రైతులకు భారం



నాకు మూడు ఎక రాల భూమి ఉంది. కాంగ్రెస్ నేతలు చెబు తున్న మాటల ప్రకారం 10హెచ్‌పీ ఒక్కో మోట ర్ పంపుసెట్‌కు ఇతర పరికరాల కోసం రూ. లక్ష వరకు ఖర్చు అవు తుందని అంటున్నారు. మాలాంటి సన్న, చిన్న కారు రై తులకు 10 హెచ్‌పీ మోటర్లు భారంగా మారే అవకాశం ఉంది. అంతేకాదు తా ము వేసిన బావులు, బోర్లలో సమృద్ధిగా నీరు లేనప్పడు 10 హెచ్‌పీ మోటర్లు వేస్తే ఏమి ఉప యోగం ఉంటుంది. గత ప్రభుత్వాల హయాంలో కరెంట్ ఎప్పుడు వచ్చి పోతుందో అర్థంకాక రాత్రి వేళల్లో నిద్రకాచి పొలాల్లో నీరు పారించేవాళ్లం. తెలంగాణ ప్రభు త్వం అందిస్తున్న 24గంటల కరెంట్ వల్ల రాత్రిపూట నీళ్లు పారించే బాధ తప్పింది. ఇప్పుడిప్పుడే బాధలు తప్పుతున్న తరుణంలో మళ్లీ కాంగ్రెసోళ్లు మళ్లీ రైతులకు కరెంట్ కుంపటి పెడుతున్నారు. వాళ్ల కల్లబొల్లి మాటలు ప్రజలు ఎవరూ నమ్మవద్దు.

**-కురుమూర్తి, అన్నారం, పాన్‌గల్ మండలం**

## 10 హెచ్‌పీ మోటర్‌కు .. 25కేవీ ట్రాన్స్‌ఫార్మర్ అవసరం

10 హెచ్‌పీ మోటర్‌కు 25కేవీ ట్రాన్స్‌ఫార్మర్ వోల్టే జీ అవసరమవుతుంది. 25 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌కు రెండు కంటే ఎక్కువగా 10 హెచ్‌పీ మోటర్లు వినియోగిస్తే ట్రా న్స్ ఫార్మర్ పేలిపోయే అవ కాశముంటుంది. ఖర్చు ఎక్కువగా అవుతుంది. మోటర్లు, పంపులు తరుచుగా రిపేర్లు అయ్యే అవకాశ ముంటుంది. మోటర్లు, పంపు లు అధిక బరువు ఉండడం వల్ల ఒక్కరొక్కరు రిపేరు చేయడం కూడా ఇబ్బందిగా ఉంటుంది. కొంత మంది రైతులు కలిసి 25కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఉపయోగిం చుకోవడం వలన ఖర్చు తక్కువగా ఉంటుంది. 3హెచ్‌పీ, 5 హెచ్‌పీ మోటర్లను అధిక సంఖ్యలో ఉపయోగించుకోవచ్చు. ఎక్కువ మంది రైతులు కలిసి ట్రాన్స్ ఫార్మర్‌ను వినియోగించుకోవడం వలన రిపేర్ అయినప్పుడు ఇబ్బందులు ఉండ కుండా పరస్పర సహకారంతో పనులు చేసుకోవచ్చు. విద్యుత్ ఎక్కువ గంటలు సరఫరా ఉంటే గంటలు వీలైనప్పుడు మాత్రమే పొలం వద్దకు వెళ్తారు. దీంతో ఒకే సమయంలో కాకుండా వేరు వేరు సమయాల్లో విద్యుత్‌ను వినియోగించుకోవడం వలన లోవోల్టేజీ సమస్య ఉండదు. మోటర్లు, పంపులు కాలిపోయే అవకాశం తక్కువగా ఉంటుంది.



**-గణేశ్, మెకానిక్, వీపనగండ్ల మండలం**

## 10 హెచ్‌పీ మోటర్ వ్యవసాయానికి పనికిరావు



రైతులు వ్యవసా యానికి 3హెచ్‌పీ,5 హెచ్‌పీ మోటార్లను వాడుతారు. 10 హెచ్‌పీ మోటర్ వాడితే ట్రాన్స్ ఫార్మర్లపై ఓవర్ లోడ్ భారం పడి మోటర్లు కాలిపోతాయి. వ్యవసాయానికి 10 హెచ్‌పీ మోటర్‌లు పనికిరావు. తెలంగాణ ప్రభుత్వం రైతన్నలకు ఇస్తున్న 24గంటల కరెంట్‌తో 5 హెచ్‌పీ మోటర్ వాడి సమృద్ధిగా పంటలకు నీరు అందించొచ్చు. వ్యవసాయం తెలియని కొంద రు కాంగ్రెస్ నాయకులు రైతులను ఆగం చేస్తున్నారు. వ్యవసాయంపై అవగాహన లేని వ్యక్తులు ఎవరికీ తోచిన విధంగా వాళ్లు మాట్లాడుతున్నారు. వ్యవసాయానికి మూడు గంటలు కరెంట్‌తో సరిపెట్టి రైతులపై 10 హెచ్‌పీ మోటర్ ద్వారా ఆర్థిక భారం మోపాలని చూస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయానికి రైతుబంధుతో సాగుకు పెట్టుబడి సాయం, 24గంటల విద్యుత్‌తో కావల్సినంత సహకారం అందించి రైతులకు వ్యవసాయం చేసుకోవడానికి తోడ్పాటు అందిస్తున్నది. వ్యవసాయం తెలియని కాంగ్రెస్ వాళ్లు మాత్రం తెలంగాణ రైతులను ఆగం చేసేందుకుకు ట్రలు చేసున్నారు. గత తొమ్మిదేండ్లలో ఇప్పుడిప్పుడే వ్యవసాయరంగం కుదుటపడుతున్న తరుణంలో కాంగ్రెస్ వాళ్ల కుట్రలకు రైతులు బలి చేయా లని చూస్తున్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత రాత్రి సమయంలో నీళ్లు కడుతూ పాముకాటుకు గురై చనిపోయిన దాఖలాలు ఎక్కడా లేవు .వ్యవసాయానికి సరిపడా ఉచిత 24గంటల కరెంట్‌తో హాయిగా పగలు పొలానికి నీరు పారించి రైతులు వ్యవసాయం చేసుకుంటున్నారు. గత పాలకుల మాదిరిగా కాకుండా కరెంట్ కోసం పొలాల కాడ పడిగాపులు కావాల్సిన అవసరం లేకుండా రైతులకు ఎప్పుడు కుదిరితే అప్పుడే మోటర్ వేసుకుంటే పొలాలకు నీళ్లు పారుతున్నాయి. రైతులకు ఇంత మంచిగా విద్యుత్ సరఫరా ఏ ప్రభుత్వం అందించలేదు. ఇంత మంచిగా ఉచిత విద్యుత్ తీసిన తెలంగాణ సర్కార్ రానున్న రోజుల్లో దానికి కొనసాగిస్తారని విశ్వాసం నమ్మకం రైతులకు ఉంది. 24 గంటలు నిరంతర విద్యుత్ సరఫరా చేసే కేసీఆర్ ప్రభుత్వానికి రైతులమంతా అండగా ఉంటాం.

**-మాధవరెడ్డి, రైతు, జానంపేట , శ్రీరంగాపూర్ మండలం**